ప్రజాశక్తి

మంగళవారం 1 ఆగస్టు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మచిలీపట్నంలో ధర్నా చేస్తున్న నేతలు, కార్మికులు

మిడ్డే మీల్స్ కార్మికుల ధర్నా

కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకు డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విజయవాడ, మచిలీపట్నంలలో ధర్నా నిర్వహించారు. విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్, మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఈ ధర్నాల్లో మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు కనీస వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు. దఫదఫాలుగా మెనూలో మార్పులు చేస్తున్నారని, మరోవైపు నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతున్నాయని, దీంతో కార్మికులపై మోయలేని భారం పడుతోందని నేతలు అన్నారు.

(పూర్తి వివరాలు 8వ పేజీలో)

విజయవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న ఎన్.సిహెచ్.సుప్రజ

విఎంసి ఆస్తులు ప్రైవేటుకు

❁కౌన్సిల్‌లో అధికార వైసిపి ఏకపక్ష ఆమోదం ❁వ్యతిరేకించిన సిపిఎం, టిడిపి ❁డిస్నీల్యాండ్ స్థలం అంశం వాయిదా

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ విలువైన ఆస్తులను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికి కట్టబెట్టే నిర్ణయాలను విపక్షాలకు ఎటువంటి చర్చకు అవకాశం ఇవ్వకుండానే అధికార వైసిపి ఆమోదించేసుకుంది. ట్రస్టీల పేరుతో నడుస్తున్న స్కూళ్లకు విఎంసి స్థలాలను కారు చౌకగా ఇచ్చేందుకు నిర్ణయించింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. సమావేశం ముగుస్తున్న సమయంలో 88 (కె) కింద అప్పటికప్పుడు ప్రత్యేక అంశం కింద వీటిని తీసుకొచ్చి ఏకపక్షంగా ఆమోదించుకుంది. సింగ్‌నగర్‌లోని 10 ఎకరాల డిస్నీల్యాండ్‌లో పిపిపి పద్ధతిలో కబేళా ఏర్పాటుకు పెట్టిన ప్రతిపాదనను స్వయంగా అధికారపక్ష ఎంఎల్ఎ మల్లాది విష్ణు వ్యతిరేకించారు. డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి కూడా డిస్నీల్యాండ్‌ను కబేళాకు ఇచ్చే అంశాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 18/89 అంశంలో పేర్కొన్న విద్యాధరపురం కబేళాను రూ.31 కోట్లతో పిపిపి పద్ధతిలో ఆధునీకరణ పేరుతో 33 ఏళ్లపాటు ప్రైవేటు వారికి కట్టబెట్టడాన్ని సిపిఎం, టిడిపి ఫ్లోర్‌లీడర్లు పూర్తిగా వ్యతిరేకించారు. విఎంసి ఆధ్వర్యంలోనే మేయర్‌కు సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు డీసెంట్‌నోట్ అందజేశారు. అమృత్ స్కీమ్ -2లో భాగంగా ఆటోనగర్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టిపి)ను కూడా పిపిపి పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు ఇవ్వొద్దని సిపిఎం, టిడిపి ఫ్లోర్‌లీడర్లు డిమాండ్ చేశారు. అలా చేస్తే విఎంసికి ఎటువంటి అధికారాలూ ఉండకపోగా, ప్రైవేటు వారు వ్యాపారం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని కెఎల్‌రావు పార్కునూ పిపిపి పద్ధతిలోనే ప్రైవేటు వారికి ఇవ్వొద్దని కోరారు. ఆటోనగర్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఆధునీకరించి విఎంసినే నడపాలని, అలాగే కెఎల్‌రావు పార్కునూ ఇప్పటి మాదిరిగానే విఎంసి నిర్వహించాలని మేయర్ భాగ్యలక్ష్మికి సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డీసెంట్ నోట్‌ను అందజేశారు. విపక్షాల నిరసనల నడుమ విద్యాధరపురం కబేళా, ఆటోనగర్ ఎస్‌టిపి, కెఎల్‌రావు పార్కు అంశాలను అధికార వైసిపి ఏకపక్షంగా ఆమోదించేసుకుంది. విపక్షాలే కాకుండా అధికార వైసిపి కార్పొరేటర్ జానారెడ్డి, చివరకు సెంట్రల్ ఎంఎల్ఎ వ్యతిరేకించడంతో డిస్నీల్యాండ్‌లో కబేళా ఏర్పాటు అంశాన్ని వాయిదా వేస్తూ కౌన్సిల్ నిర్ణయించింది. ఆటోనగర్ ఎస్‌టిపిని పిపిపి పద్ధతిలో పెట్టారా అంటూ మేయర్ సందేహం వ్యక్తం చేయడం గమనార్హం. శ్రీ రామకృష్ణ సమితి ఆధ్వర్యాన అజిత్‌సింగ్ నగర్లోని వివేకానంద సెంటినరీ ఉన్నత పాఠశాల 1.20 ఎకరాల్లో, అలాగే పాయకాపురంలోని శారదా విద్యాలయం విద్యాలయం 1.20 ఎకరాల్లో నడుస్తున్నాయని, విఎంసికి చెందిన ఈ స్థలాలను లీజుకి తీసుకున్నారని, ఇప్పుడు ఆ రెండు విద్యాసంస్థలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ విలువ ప్రకారం కాకుండా ప్రభుత్వ విలువ ప్రకారం అతి కారు చౌకగా వేరేచోట విఎంసి స్థలాలను చదరపు గజం రూ.15 వేల చొప్పున ఇచ్చేవిధంగా కౌన్సిల్ ఆమోదించడాన్ని సిపిఎం ఫ్లోర్‌లీడర్ ప్రశ్నించారు. తాము పూర్తిగా ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. దీని వెనుక అధికారపార్టీ పెద్దల హస్తం ఉందని ఆయన విమర్శించారు. అత్యవసర అంశాల పేరుతో 88 (కె) కింద 218 నుంచి 223 వరకు తీసుకొచ్చిన అంశాలపై ఎటువంటి చర్చ జరగకుండానే అధికారపక్షం ఆమోదించుకుంది. కనీసం తీర్మానాల కాపీని కూడా కార్పొరేటర్లకు గానీ, మీడియాకుగానీ ఇవ్వకపోవడం గమనార్హం.

మేయర్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి కార్పొరేటర్ పుణ్యశీల; ఎంఎల్ఎ విష్ణు, టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు బాలస్వామి, సత్యబాబు, కమిషనర్ స్వప్నిల్ (అంతర్‌చిత్రాల్లో)

(విఎంసి కౌన్సిల్ వార్తలు మరికొన్ని లోపలి పేజీల్లో)

మోడీ భజన మాని...కడప ఉక్కుపై గళమెత్తండి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : మోడీ భజన మాని రాష్ట్ర ప్రయోజనాలకు కోసం గళమెత్తాలని వైసిపి, టిడిపి, జనసేన నేతలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హితవు పలికారు. తమ స్వప్రయోజనాల కోసం ఆయా పార్టీల నేతలు ప్రధాని మోడీకి మోకరిల్లుతున్నారని విమర్శించారు. కడపలో ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని కేంద్రం ప్రకటించినా నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. కేంద్రం దుర్మార్గాన్ని గొంతెత్తి నిలదీయాలని డిమాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో బిజెపి ద్రోహాన్ని ఖండించాలని, పార్లమెంట్లో ఇచ్చిన విభజన హామీలను అమలు జరపాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ బీసెంట్ రోడ్డులోని అన్సారీ పార్కు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బాబురావు మాట్లాడుతూ కేంద్రం కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా కార్పొరేట్ సంస్థ అయిన జిందాల్‌కు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్రానికి లాభదాయకం కానిది జిందాల్‌కు ఎలా లాభదాయకం అవుతుందని నిలదీశారు. కేంద్రం ఆధ్వర్యంలోనే కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం

(మిగతా 6లో)

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు, పక్కన దోనేపూడి కాశీనాథ్

జెవివి నాయకులు జంపా కృష్ణకిషోర్ మృతి

నేడు వైద్య కళాశాలకు పార్థీవదేహం అప్పగింత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి జంపా కృష్ణకిషోర్ (67) సోమవారం తెల్లవారు జామున కన్నుమూశారు. విజయవాడ సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కాలేయ వ్యాధికి చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య రెండేళ్ల క్రితం మరణించారు. వామపక్ష భావజాలంతో ఉన్న ఆయన బరోడా బ్యాంకులో ఉద్యోగం చేస్తూ (మిగతా 6లో)

రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న విద్యాసాగర్; కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు, నేతలు (అంతర్‌చిత్రంలో)

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రౌండ్‌టేబుల్‌లో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్తోపాటు 3 వెయిటేజీలు ఇచ్చి పిఆర్‌సిని అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్ లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. స్ట్రగుల్ కమిటీ నాయకులు ఎల్.రాజు అద్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎపిఎన్జీఓ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కళాధర్, బిఎస్‌ఎన్ఎల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బాలాజీ, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు సత్యరంజన్, ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పాత్రుడు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకురాలు ఎ.కమల, సిఐటియు (మిగతా 6లో)

ముమ్మరంగా పారిశుధ్య పనులు

చందర్లపాడు : ఐదు రోజులు కురిసిన వర్షాలకు అధ్వానంగా తయారైన గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పున్నవల్లి గ్రామంలో మురుగు కాలవలలో మురుగు నీరు, రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయింది. స్థానిక గ్రామ సర్పంచ్ డాక్టర్ కోట.మోహనరావు, పున్నవల్లిగ్రామ పంచాయతీ కార్యదర్శి కె.నాగరాణి ఆధ్వర్యంలో చెత్త తొలగింపు చేపట్టారు. అన్ని వీధుల్లో రోడ్లపై మురుగు కాలవల్లో బ్లీచింగ్ చల్లించారు. గ్రామ ప్రజలు దోమల బారినపడి అనారోగ్యం పాలవకుండా ముందస్తుగా చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ డాక్టర్ కోట.మోహనరావు తెలిపారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మ్యాథ్స్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడు అనిల్‌కుమార్‌కు పిహెచ్‌డి ప్రధానం అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు సోమవారం తెలిపారు .వై .పి .సి. ఎస్ అనిల్ కుమార్ రాయలసీమ మాథ్స్ విభాగంలో "న్యూటనియన్ ఫ్లూయిడ్ ఫ్లోస్ ఇన్ స్పెసిఫిక్ జామెట్రీస్" అనే అంశం పై చేసిన పరిశోధనకు పి.హెచ్.డి నీ ప్రధానం చేశారన్నారు.ఈ పరిశోధన కెమికల్ ఇతర పరిశ్రమలలో ప్రాధాన్యం కలిగి ఉంటుందన్నారు. ఈ పరిశోధనను డా.సి. హెచ్. వి.రమణ మూర్తి ప్రొఫెసర్,మాథ్స్ వీబాగం కే.ఎల్ .యూనివర్సిటీ పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ను ఇంజనీరింగ్ విభాగ అధిపతి ఏ రామిరెడ్డి అధ్యాపకులు సిబ్బంది విద్యార్థి విద్యార్థులు అభినందించారు. ఫోటో 4 అనిల్ కుమార్ ను అభినందిస్తున్న ఎల్బిఆర్సి ప్రిన్సిపాల్ అప్పారావు తదితరులు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్తానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సంగు రవీంద్ర, లక్ష్మి తిరుపతమ్మ దంపతులు రూ.10,116/- లు విరాళముగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రములు అందజేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎంకెటిఎస్ వరప్రసాద్ తెలిపారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామంలో రెవరెండ్ ఫిలిఫ్ నివాసంలో సోమవారం రెవరెండ్ ఫిలిఫ్, లిల్లీ ఫిలిప్ దంపతుల కుమారుడు జయపాల్ ఫిలిఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మహిళలకు ఆరు నెలల కుట్టుమిషన్ శిక్షణ అనంతరం గ్రాడ్యుయేషన్, కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వరరావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, మల్లె బోయిన జ్వాలా, పసుమర్తి మహేష్, కారుపాటి వినోద్ (పండు), నాయిని రజిని, దోగుపర్తి నాగభూషణం, ఆలూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు విస్తృతంగా సామాజిక సేవలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజలకు అవసరసమైన సామాజిక సేవలను విస్తృతంగా అందచేస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ప్రెసిడెంట్ బాయన బాబూజీ (బాబ్జి) చెప్పారు. సోమవారం బాయన బాబూజీ ఆధ్వర్యంలో విజయవాడ కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పేషంట్లకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాయన బాబూజీ మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) పిలుపు మేరకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ తరుపున విస్తతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు, సహకరించిన సహచర రోటరియన్లకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ సెక్రటరీ గుండారపు శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాలపాక భాస్కర్, క్లబ్ ట్రెజరర్ గణేష్ సుబ్బారావు, రొటేరియన్లు ముదిలి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

షేక్‌రాజా ఆస్పత్రిలో పౌష్టికాహారం అందచేస్తున్న బాయన బాబూజీ

చైతన్య పాఠశాలకు నాసా ప్రాజెక్టులో మూడో స్థానం

మైలవరం చైతన్య స్కూల్ విద్యార్థులు...

ఇబ్రహీంపట్నం విద్యార్థులు...

ప్రజాశక్తి మైలవరం : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసాకు పంపిన ప్రాజెక్టుకు నేషనల్ లెవెల్‌లో మూడో స్థానం లభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.రత్న దుర్గ సోమవారం తెలిపారు. వి.ఉమ్మిత్, పి.నాగ వెంకట నిశాంత్, భార్గవ్, లోహిత్స్ శ్రీకర్, భవ్య శ్రీ, వెంకట మహి, పార్థసారధి రెడ్డిలను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అభినందించింది. అనంతరం ఎజిఎం మురళి కష్ణ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రసాద్, ఆర్.ఐ వినోద్ సంసున్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం ఘనంగా (నాసా) స్పేస్ సెటిల్మెంట్ అవార్డు వేడుకలు నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాలలో గత ఏడాది నిర్వహించిన నాసా నేషనల్ ఎరో నాటిక్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్టుకు ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాల నుండి 29 మంది విద్యార్థిని విద్యార్థులు 5 ప్రాజెక్టులను నిర్వహించగా, జాతీయస్థాయిలో ఎంపికయ్యాయన్నారు.

కమిషనర్ జయరాం పర్యటన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో 20వ వార్డులో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులో పర్యటిస్తూ వీధులలో రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. దోమల నివారణ నివారణలో భాగంగా వెక్టార్ కంట్రోల్ మెథడ్స్ ప్రకారం మురుగునీటి కుంటల్లో వెక్టో బాక్, పైరిప్రోక్జిన్‌లను పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. దోమల లార్వ ఉండే ప్రదేశాలను ముందుగా గుర్తించి, దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను, యం.యల్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా ప్రతి 11 రోజులకొకసారి పిచికారి చేయించాలని తెలిపారు. తద్వారా దోమల లార్వాదశలో చనిపోతుందని తెలిపారు. వార్డులో మంచి నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామ పట్టణంలో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

సిఎం సహాయ నిధిని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహంలో పట్టణంలోని 6వ వార్డ్, కాకాని నగర్‌కు చెందిన ఉమ్మనేని గోపి కుమారుడు ఉమ్మనేని నందన్ (7సం) నరాల బలహీనత (జిబిఎస్ వ్యాధి)తో బాధపడుతున్నారనే విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను దష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల రూపాయలు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం (ఎల్ఓసి) మంజూరు చేయించినట్లు తెలిపారు. సోమవారం ఆ ఎల్ఓసి పత్రాన్ని లబ్ధిదారునికి ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ఎస్టీ విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, పెనుగంచిప్రోలు సచివాలయాలు కన్వీనర్ కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేస్తున్న సామినేని ఉదయభాను

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 2వ వార్డు మరియు 23వ వార్డులో రోడ్డు నిర్మాణ పనులకు, కాకాని నగర్ గ్రంథాలయం గోడ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమానికి యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కౌన్సిల్ ఏర్పడిన దగ్గరి నుంచి సుమారు 16 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివధి పనులు జరిగాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిసిన వెంటనే వారి ఇబ్బంది తొలగించడానికి ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే రోడ్లు, డ్రైనేజ్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని భవిష్యత్తులో ఉదయభాను ఆలోచనలకు అనుగుణంగా జగ్గయ్యపేట పట్టణాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆకుల బాజీ, కౌన్సిలర్లు కొలగాని రాము, దువ్వల రామకష్ణ రమాదేవి, వట్టెం మనోహర్, పందుల రోశయ్య, మున్సిపల్ డిఇ శివ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా పేట కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశం ...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మున్సిపాలిటీ డిఇ, ఎఇ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ల పని విధానం సక్రమంగా లేదని అధికార పార్టీ కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌లు, ప్రతిపక్ష కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గీతారాణి, వేదులాపురం సైదేశ్వరావు తెలిపారు. పట్టణంలోని వీరి మూలంగా మున్సిపాలిటీ అభివద్ధి కుంటుపడుతుందని వాపోయారు. ఈ సందర్భంగా చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట అభివద్ధిని మున్సిపాలిటీ డిఇ, ఎఇ లు అడ్డుకుంటున్నారని అటువంటి అధికారులను మున్సిపల్ కమిషనర్ పై అధికారులకు సిఫార్సు చేసి సస్పెండ్ చేయాలని ఘాటుగా స్పందించారు. పట్టణంలోని వేసవికాలంలో వేసిన మొక్కలు చాలావరకు చనిపోయాయని, ఈ మున్సిపల్ అధికారులను నమ్ముకుంటే ఎన్ని లక్షలు, కోట్లు ఇచ్చినప్పటికీ ఆ డబ్బులు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని, జగ్గయ్యపేట పట్టణం చుట్టూ సిమెంట్ కర్మాగారాలు ఉన్నాయని ఆ కర్మాగారాలకు మొక్కలను పెంచే బాధ్యత ఇస్తే వారు ఆ మొక్కలను పెంచుతారని అన్నారు. రెండో వార్డ్ కౌన్సిలర్ కొలగాని రాము మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో ఆవులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నాయని, ఇటీవల కాలంలో ఆ ఆవులను ద్విచక్ర వాహనదారులు ఢీకొని ప్రమాదాలకు గురయ్యారని వెంటనే ఆవులను బందెల దొడ్డికి తరలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు ఇటీవల కాలంలో పాత మున్సిపాలిటీలో ప్రహరీ గోడ పగలగొట్టి కొట్టు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే కొట్టును తీసివేయాలని పట్టుబట్టారు. కొట్టు ఎప్పటిలోగా తీసివేస్తారో తమకు రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని పట్టుబట్టారు. దీనిపై చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర స్పందించి స్పందిస్తూ వారం రోజులలో కొట్టును తీసేయించి, ప్రహరీ నిర్మిస్తామని కొట్టును అక్రమంగా పెట్టినటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పట్టణ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, డిఇ కోటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీహర్షను సత్కరిస్తున్న ఎంఎల్‌ఎ

విద్యార్థి 'హర్షం'

ప్రజాశక్తి - నందిగామ : సీఎం జగన్, నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావుకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని విద్యార్థి శ్రీహర్ష తెలిపారు. నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు మున్నలూరు గ్రామానికి చెందిన సూర్యదేవర శ్రీ హర్ష అనే విద్యార్థిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అమెరికాలోని న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో సీటు పొందిన శ్రీహర్షను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్రీ హర్ష మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలని తనకు ఎంతో ఆసక్తి అని, కానీ వ్యవసాయం మీద ఆధారపడ్డ తల్లిదండ్రులకు తనను విదేశాల్లో చదివించేంత ఆర్థిక వెసులుబాటు లేకపోవడం వల్ల స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు ద్వారా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. అమెరికాలోని న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో సీటు పొందిన తనకు రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ఫీజు మొత్తం కోటి రూపాయలను మంజూరు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత కారణంగా ఏ ఒక్కరి చదువు కూడా మధ్యలో ఆగిపోకూడదనే వైయస్ జగన్ ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అంగన్ వాడి ప్రీ ప్రైమరీ స్కూలును నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా అనే విషయాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చి, బాల్య దశ నుంచి విద్యార్థులకు పౌష్టికాహారం, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అద్దె గదుల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తూ కొత్త రూపు తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంగన్వాడి సిబ్బంది, పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ సమక్షంలో తిరునగరి ప్రకాష్ కుమార్ మరియు 10 మంది జనసేన పార్టీకి ఆకర్షితులై సోమవారం పార్టీలో చేరారు.

నియామకం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా 11వ వార్డుకు చెందిన సయ్యద్ రసూల్ నియమించినట్లు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సోమవారం పట్టణ పార్టీ విస్తతస్థాయి సమావేశంలో తెలిపారు.

15లోగా వైద్య కళాశాల పనులు పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో పనులు ఈ నెల 15వ తేదీలోగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. మచిలీపట్నం వైద్య కళాశాల ఆఖరి దగ్గర నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకునేందుకు కలెక్టర్ సోమవారం ఆయన ఛాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాఫ్ రూమ్, ఫస్ట్ ఫ్లోర్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఎగ్జామినేషన్ హాల్, బాలబాలికల వసతి గృహాలు తదితర భవనాల్లో పెయింటింగ్, విద్యుదీకరణ పనులు, తరగతి గదుల్లో సీట్ల ఏర్పాటు, సీలింగ్, టాయిలెట్స్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు వివరించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సామాగ్రిని సమీకరించాలని నిర్మాణ సంస్థకు సూచించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చూస్తామని మేఘా ఇంజనీరింగ్ సంస్థ సైట్ ఇంజినీర్ జగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, మచిలీపట్నం డివిజన్ ఆర్డీవో ఐ.కిషోర్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

సజావుగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్

స్పందన సమావేశ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూలై 21న ప్రారంభమైన ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ఆగస్టు 20వ తారీకు వరకు జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి చేస్తున్న ఈ ప్రక్రియలో ప్రైవేటు, వాలంటీర్ల ప్రమేయం లేదని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో పాటు కేవలం వివిధ పార్టీలు ప్రతిపాదించిన ఏజెంట్లు మాత్రమే ఈ వెరిఫికేషన్లో పాల్గొంటున్నట్లు జిల్లాలో ఇప్పటివరకు 10,20,642 మంది ఓటర్లను వెరిఫై చేయడం జరిగిందన్నారు.

రైతులకు నష్టపరిహారం కోరుతూ వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం అన్నారు. ఈ మేరకు సోమవారం ఉయ్యూరు ఆర్డీఓ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివనాగేంద్రం మాట్లాడుతూ వరి నాట్లు కుళ్లిపోయి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. ఎకరాలకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్, రైతులు ఉమ్మడిశెట్టి బుజ్జిబాబు, పి.వీర రామ్మోహన్‌రావు, పోతన సుబ్రహ్మణ్యం, రాధాబాబు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు స్పందన : వేణు

ప్రజాశక్తి-పెడన: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు మైనార్టీలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. సోమవారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది బీసీ మంత్రులు పదవులకు ఆశపడి బీసీలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. గడిచిన నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో 60 మంది బీసీలను హత్య చేశారని, వేలాది మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు.

సైనిక్ సంక్షేమ నిధికి విరాళం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది రూ.2.25 లక్షల నగదును సేకరించి సైనిక్ వెల్ఫేర్ నిధికి అందించారు. సోమవారం స్పందన సమావేశపు మందిరంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా ఈ నిధిని అందజేశారు. సైనికుల సంక్షేమం కోసం చేసిన మంచి పని ఎంతోమందికి ఆదర్శం అని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని అభినందించారు.

మహిళల ఆర్థికాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-ఘంటసాల: మహిళల ఆర్థిక స్వావలంబన టీడీపీతోనే సాధ్యమని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అన్నారు. మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి ఆధ్వర్యంలో కొడాలి గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ మినీ మ్యానిఫెస్టోలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్‌లో మహిళలకు సింహ భాగం కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, దుర్గగుడి పాలకమండలి మాజీ సభ్యురాలు విశ్వనాథపల్లి పాప, యాసం లంకమ్మ, కొడాలి గ్రామసర్పంచ్ చలపాటి రాణి పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండల పరిధిలో ‘ఆడుదాం ఆంధ్ర’ క్రీడలకు సంబంధించి 17 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పాల్గొనేందుకు గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు ఎండిఒ ఇ.సత్య కుమార్ సోమవారం తెలిపారు. ఈ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, క్రికెట్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ధనియాల నాగరాజు, 9490798909కు సంప్రదించాలని తెలిపారు.

పులిగడ్డ మరమ్మతులకు వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ అక్విడెక్ట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని టిడిపి ఆధ్వర్యంలో అవనిగడ్డ తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణకు టిడిపి నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. డివిసీమకు జీవనాధారమైన అక్విడెక్ట్ ప్రమాదం అంచున ఉన్నందున తక్షణమే దానికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, బొచ్చు రఘునాథప్రసాద్, మండలి రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: విజయవాడకు చెందిన న్యాయవాది, బార్ అసియేషన్ సభ్యులు ఆర్.ఆదిశేషు విటల్ బాబును గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడాన్ని నిరసిస్తూ అవనిగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిమ్మన సుబ్బారావు, సీనియర్ న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు, మల్లికార్జునప్రసాద్, దామెర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈ నెల 12,13 తేదీలలో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ, పురుషులకు వాలీబాల్, త్రోబాల్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు కార్తీక్ వికాస్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో జరిగే ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.9 వేలు, ద్వితీయ బహుమతి రూ.6 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు, నాల్గో బహుమతి రూ.2 వేలు అందజేయనున్నట్లు చెప్పారు త్రోబాల్ పోటీల్లో విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆటగాళ్లను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు ఇతర వివరాలకు 93473 80228, 9652588808 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఉద్యోగులకు రిటైర్‌మెంట్ లబ్ధి చేకూర్చాలి

సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ లబ్ధి చేకూర్చాలని సమగ్రశిక్ష పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్‌ఎన్ దేవేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెంట్రల్, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కొనసాగుతున్న సమగ్రశిక్షలో 2012 నుండి పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు నోచుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విద్యా ద్వారానే జీవితంలో వెలుగులు సాధించగలరని లయన్స్ ఫస్ట్ వైస్ డిస్టిక్ట్ గవర్నర్ లయన్ గద్దె శేషగిరి చెప్పారు. విజయవాడ జూబ్లీ హరిత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌సర్కిల్ ఆవరణలోని బిషఫ్ హజరయ్య మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్కూల్‌లో అత్యుత్తమ మార్కులు పొందిన మొదటి పది మంది విద్యార్థులకు ఉపకారవేతనాలను అందచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్దె శేషగిరి మాట్లాడుతూ చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని చెప్పారు. చక్కగా చదువుకుని తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. చదువుకోవడం వల్ల ఆర్థికంగా, సామాజికంగా మంచి స్థానంలో ఉండవచ్చని చెప్పారు. లయన్స్ సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వీవీపీఎస్.ఆంజనేయులు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. చక్కగా చదువుకునే వారిని ప్రోత్సహించడానికి సమాజంలో చాలా మంది దాతలతో పాటుగా లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు (వైఎస్ఆర్), క్లబ్ జోన్ చైర్మన్ ఎస్.నిరంజన్, బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.ఏ.జయశ్రీ విజయవాడ జూబ్లీ హరిత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, కార్యదర్శి కె.సత్యనారాయణమూర్తి, కోశాధికారి కావేటి వెంకటేశ్వరరావు, సభ్యులు యోగా గురువు అంకాల సత్యనారాయణ, శ్రీనివాసరావుతో పాటుగా పాఠశాల ఉపాధ్యాయయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల్ని ఆదుకోవాలని టిడిపి ధర్నా

ప్రజాశక్తి-చల్లపల్లి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఎకరాకు రూ.10 వేలు ఇచ్చి ఆదుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల వల్ల పంటలు పూర్తిగా మునిగిపోయాయని వాపోయారు. అనంతరం వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ కె.గోపాలకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, టిడిపి మండల కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణ పాల్గొన్నారు.

వరి రైతులు జాగ్రత్తలు పాటించండి : ఎడిఎ

ప్రజాశక్తి-గన్నవరం: వర్షాల వల్ల నీట మునిగిన వరి, వివిధ దశల్లో నారుమడులు వెదజల్లిన పొలాలు దెబ్బతినే అవకాశం ఉందని ఏడీఏ సునీల్‌కుమార్ తెలిపారు. గన్నవరం డివిజన్లోని ఆరు మండలాల్లో వరి, ఇతర పంటలు ముంపుకు గురైనట్లు పేర్కొన్నారు. నారుమడులు మూడు రోజులు కన్నా ఎక్కువ నీటమునిగితే మొలక శాతం దెబ్బతింటుందని తెలిపారు. ఈ దశలో ఎంటియు 1140 రకం మాత్రమే పది రోజుల వరకు మునిగినప్పటికీ 80 శాతం మొలకెత్తే శక్తి ఉంటుందని, పంట నీట మునిగిన మూడు రోజుల్లోపు నీరు తీయగలిగితే మొలక దెబ్బతినే శాతం తక్కువ ఉంటుందన్నారు. మొలక దెబ్బతింటే నారు దొరికితే ఊడ్చుకోవటం లేదా స్వల్ప కాలిక రకాలైన ఎంటియు 1121, 1210, ఎన్ఎల్ఆర్ 3449, 3354, ఎంటియు 1293, 1273 వంటి రకాలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఐదు రోజుల్లోపు మునిగిన నారుమడులలో పూర్తిగా నీరు బయటకు తీసివేసి ఐదుసెంట్ల నారుమడికి కిలో యూరియా, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను బూస్టర్ డోస్‌గా వేసుకుంటే వారం రోజులలో కొత్త ఆకు చిగురిస్తుందని చెప్పారు. అలాగే నారుమడి కుళ్లకుండా లీటరు నీటికి గ్రాము చొప్పున కార్బండిజమ్ మందును పిచికారీ చేసుకోవాలన్నారు. నీరు పూర్తిగా తీయనప్పుడు ఆకులు మాత్రమే కనిపిస్తుంటే ఆకులపై రెండు శాతం యూరియా లేదా 0.5 శాతం పొటాషియమ్ నైట్రేట్ పిచికారీ చేసుకోవాలని తెలిపారు. రైతులు ముంపునీరు బయటకుపోయిన తరువాత మాత్రమే యాజమాన్య చర్యలు చేపట్టాలని, ఎరువులు వేసిన వెంటనే పంట మునిగితే పంట దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంపి మిధున్ రెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సోమవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రములు, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్

భవానీపురం పరిధిలోని 11 కె.వి. టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఆగస్టు 1వ తేదీ మంగళవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు (2గంటలు) పాటు భవానీపురంలోని టీచర్స్ కాలనీ, అప్నా బజార్ రోడ్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 ఎస్ఎఫ్‌టి ప్లాట్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆందోళనలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

రైల్వే కార్మికులకు మద్దతుగా పోరాటం

-సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వేస్టేషన్‌లో అన్యాయంగా విధులనుండి ఆపబడిన కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాల నుండి మద్దతును కూడగట్టి పోరాడుతామని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. సోమవారం కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పాల్గొని కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మావతి, రక్షక్ కాంట్రాక్ట్ సంస్థలు కార్మికులను అన్యాయంగా పనుల నుండి తొలగించటాన్ని కార్మికులే కాకుండా అన్ని వర్గాల ప్రజల నుండి తప్పుపడుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు ఒంటరిగా లేరని, వీరికి సిఐటియు, అనేక ప్రజాసంఘాల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. కాంట్రాక్టర్ తప్పుడు పద్ధతుల్ని ఆపాలని, పాత కార్మికుల స్థానంలో కొత్త కార్మికులను పనిలో పెట్టుకుని పనిచేయించుకోవడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. అకారణంగా ఏ తప్పు లేకుండా కార్మికులను ఇష్టారాజ్యంగా తొలగించి వాళ్ల బ్రతుకు తెరువును దెబ్బతీస్తే కార్మిక సంఘాలు సహించవని, పోరాడి విజయం సాధిస్తాయని తెలిపారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు వెంటనే పాత కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు బయట చేసే నిరసనలతో పాటు, చట్టపరమైన న్యాయపోరాటానికి కూడా సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఈవీ నారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

పడమర దళితవాడలో ఓటర్ల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం: సోమవారం స్థానిక పడమర దళిత వాడలో 41వ బూతు పరిధిలో ఓటర్ల వెరిఫికేషన్ జరిగింది. బూత్ లెవెల్ అధికారి గద్దల నాగేశ్వరరావు పాల్గొని ఓటర్ల జాబితాలను పరిశీలించి, దొరికిన తప్పులను సవరించేందుకు వివిధ పత్రాలలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతిపక్ష బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- తిరువూరు : విజయవాడ న్యాయవాది ఆర్.ఆదిశేషు విఠల్‌బాబు హత్యకు నిరసనగా సోమవారం తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి కోర్టు బయట నిరసన తెలిపారు. దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సంకురాత్రి జనార్ధనరావు, అంకిరెడ్డి అంజనరెడ్డి, న్యాయవాదులు గణేష్ సింగ్, నాగేంద్రప్రసాద్, సత్యం, సి.హెచ్. వెంకటరెడ్డి, నాగబండి రమేష్, కుమార్, దారా మాధవరావు, రాజేంద్ర, సుబ్బారాయుడు, రామలింగేశ్వరరావు, సుధాకర్, సుభాని, ఎం. రాము, బి.రామారా వు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ లారీ ట్యాంకర్లను ఫ్లైఓవర్‌పై అనుమతించాలి

సిఐటియు మండల కార్యదర్శి మహేష్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నుండి విజయవాడ రూట్‌లో 24 గంటలు సివిఆర్ ఫ్లైఓవర్ పై నుంచి అప్ అండ్ డౌన్ పర్మిషన్ ఇవ్వాలని, రూట్ సమస్య పరిష్కారించాలని సిఐటియు మండల కార్యదర్శి యం.మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కంపెనీ యాజమా న్యాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ కొండపల్లి ఇండస్ట్రీ ఏరియాలో హెచ్‌పిసి ఆయిల్ అండ్ గ్యాస్ బిపిసిఎల్ ఆయిల్ అండ్ గ్యాస్, ఐఒసిఎల్ గ్యాస్ ఆయిల్ కంపెనీల ద్వారా డ్రైవర్లుగా పనిచేస్తున్న తాము 24 గంటలు రూటు సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు జి.కొండూరు ముత్యాలంపాడు అడ్డరోడ్డు వెలగలేరు మీదుగా విజయవాడ వెళ్ళిన తాము వర్షాల కారణంగా ముత్యాలంపాడు అడ్డరోడ్డు దగ్గర ఉన్న సప్త కొట్టుకు పోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ హెచ్ పిసిఎల్ బిపిసిఎల్ ఐఒసి ఆయిల్, గ్యాస్ కంపెనీ యాజమాన్యాలు స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉద్ధతం చేస్తామని సిఐటియు నాయకులు హెచ్చరించారు. గొల్లపూడి నుండి ప్లాట్లు మీదగా తిరిగి రావాలంటే రోడ్డు మొత్తం గుంతలు పడి బళ్ళు ఎక్కడ పడిపోతాయోనని ప్రాణం ఫణంగా పెట్టి ఇబ్బందులు పడుతూ డ్రైవింగ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సుందర్‌రావు వైస్ ప్రెసిడెంట్ రమేష్ కోశాధికారి శ్రీనివాస్ వైస్.ప్రెసిడెంట్ బుల్లియ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహేష్

మణిపూర్‌లో శాంతి కోరుతూ ర్యాలీ

మైలవరంలో శాంతియుత ర్యాలీ...

ఇబ్రహీంపట్నంలో ర్యాలీ...

ప్రజాశక్తి - మైలవరం : మణిపూర్ ఘటనను నిరసిస్తూ ముస్లిం మైనార్టీ దళిత సంఘాలు హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి బోస్ బొమ్మ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను వివస్త్రను చేసి అవమానించడం దారుణ మన్నారు. ఈ కార్యక్ర మంలో క్రిస్టియ న్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పందెల దయా నంద్, హ్యూమన్ రైట్స్ నేషనల్ అధ్యక్షులు ఆర్.రాజు, హ్యూ మన్ రైట్స్ నేషనల్ చైర్మన్ ఉన్నవా జ్ఞాన సుందరి, హ్యూమన్ రైట్స్ ఫౌండర్ బొడ్డపాటి దాసు, క్రిస్టియన్ మైనార్టీ నియోజక వర్గ అధ్యక్షులు బుర్రి ప్రతాప్, అల్తాఫ్ రాజా విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మణిపూర్ లో ఆదివాసి మహిళలపై జరుగుతున్న మారణ హోమాన్ని హత్యలను ఖండిస్తూ గుంటుపల్లి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని పూలమాలతో సత్కరించారు. కుకీలకు జిల్లాల్లో స్వయం పరిపాలన చట్టం తీసుకురావాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అటవీ సంరక్షణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి,70/1 అటవీ చట్టాన్ని అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, వెంటనే జోక్యం చేసుకొని శాంతిని నెలకొల్పాలని కోరారు. రాష్ట్ర అడ్వైజర్ జె బాలాజీ నాయక్ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్ నాయక్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీశివాని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీకృష్ణా నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై.రవి జాయింట్ సెక్రటరీ బి.శ్రీనివాసరావు డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రటరీ బి లక్ష్మీ భగవాన్ నాయక్ ఎన్టీఆర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసరావు బీమా నాయక్ ఎం.సోమ్లా ఆర్ శివ గణేష్, ఎం.శారద, ఎం లక్ష్మీ పాల్గొన్నారు. (ప్ర.వి)

ప్రత్యేకావసరాల పిల్లలకు ప్రశస్త యాప్

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారి సమగ్ర వివరాలను నమోదు చేయాలని ప్రత్యేక ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రశస్త యాప్‌ను జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులందరూ వారి తరగతి గదులలో విద్యార్థులం దరినీ ప్రశస్త యాప్‌లో నమోదు చేసి ట్రైనింగ్ ద్వారా సర్వేలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను (సిడబ్ల్యుఎస్ఎన్) 70 మంది పిల్లలను గుర్తించామన్నారు. ఈ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే అనేది కంచికచర్ల మండలంలోని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యా యులందరూ ప్లే స్టోర్ నుంచి ప్రశస్త యాప్ డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ లో 21 రకాల వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించే దుకు వీలుగా 64 ప్రశ్నలను పొందుపరిచారు. ఈ యాప్‌లో నమోదైన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తగిన వైద్య సేవలు సదుపాయాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కావున ప్రతి ఒక్క విద్యార్థిని గుర్తించి యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఈ రోజు కంచికచర్ల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరిటాల, పెండ్యాల, మోగులూరు, గండేపల్లి, గొట్టుముక్కల, గని ఆతుకూరు పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలోని ఆయా ఉపాధ్యాయులు, ప్రశస్త యాప్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. కంచికచర్ల మండలంలో 100 మందికి పైగా ఈ యాప్ ను ఇంతవరకు డౌన్లోడ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. సుబ్బారెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయుడు డి. వెంకటేశ్వర్లు తదితర పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పందనలో ఒకే అర్జీ

ప్రజాశక్తి - గంపలగూడెం: సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఒకే ఒక అర్జీ వచ్చినట్లు తాసిల్దార్ జి బాలకృష్ణ రెడ్డి తెలిపారు. మండలంలోని ఊటుకూరు గ్రామానికి చెందిన మాడుగుల వెంకటేశ్వర్లు తనకున్న మూడు ఎకరాల పొలానికి పాస్ బుక్ కావాలని అర్జీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై పి రెడ్డి, ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు ఏపిఎం బాలమర్తి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యంగా ఉంటేనే మనకు ఆరోగ్యం

ప్రజాశక్తి - తిరువూరు : నేల ఆరోగ్యంగా ఉంటేనే మనం కూడా ఆరోగ్యవంతులుగా జీవిస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఇడి చంద్రాలలీల, సేంద్రియ వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి.విజయకుమారి, ఎంపిపి చైర్మన్ శీలం నర్సిరెడ్డి తెలిపారు. తిరువూరు మండల పరిషత్ సమావేశమందిరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.41.80 లక్షల విలువైన చిరుధాన్యాల విత్తనాలను తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలతో పాటు రెడ్డిగూడెం మండలంలోని కొన్ని గ్రామాల ఎస్సీ రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. సేంద్రియ వ్యవసాయం వలన ఖర్చు తక్కువ, దిగుబడి అధికంగా పొందవచ్చని వారితో పాటు చెప్పారు. జొన్నలు, జీలుగులు, పిల్లి పెసర, కట్టె జనుము, రాగులు, కొర్రలు, సజ్జలు, మినుములు, పెసలు, కందులు తదితర చిరుధాన్యాలను సేంద్రియ పద్ధతిలో సాగు చేసి మీతో పాటు ప్రజలను కూడా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు.

అత్యధిక ఆదాయంలో దుర్గగుడికి రెండో స్థానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత అత్యధికంగా నికర ఆదాయంలో విజయవాడ దుర్గగుడి రెండవ స్థానంలో నిలిచింది. అసిస్మెంట్ సంవత్సరం 2023-24 కు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం రూ. 156.97 లక్షలు (నూట యాభై ఆరు కోట్ల తొంభై ఏడు లక్షలు) నికర ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలియజేశారు. కరోనా అనంతరం 2022-23 సంవత్సరంలో అమ్మవారి దర్శనార్థం భక్తులు విశేషంగా విచ్చేసి అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నా రన్నారు. దాని వలన హుండీ, దర్శనం టిక్కెట్లు, ఎఫ్.డి.ఆర్.లపై వడ్డీలు, సేవలు, హ్యూమన్ హెయిర్ తదితర లైసెన్సులు మొదలగు వాటి ద్వారా ఈ అసిస్మెంట్ ఇయర్‌లో అసాధార ణంగా ఆదాయం పెరిగిందన్నారు. గతంలో ఏ ఆర్థిక సంవత్సరం లోనూ ఇంతటి నికర ఆదాయం దేవస్థానంకు వచ్చి పరిస్థితి లేదని తెలిపారు. గత సంవత్సరం 2022-23 సంవత్సరానికి హెచ్చుగా వచ్చిన మొత్తం రూ.86 కోట్లు 80 లక్షలు అని తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అద్భుతాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా అనేక అద్భుతాలను సృష్టించవచ్చని సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మండల రవికుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ - ఆర్టిఫిషియల్ క్రియేటివిటీ - విత్ చాట్ జీపీటీ' అంశంపై వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు సంబంధించి వినియోగించే భాష, వివిధ ఫార్ములాలు తదితర అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి అనేక సేవలు ఇప్పటికే అన్ని రంగాల్లోనూ వినియోగిస్తున్నారన్నారు. అయితే దీనివలన మానవ వనరుల వినియోగం సంఖ్య తగ్గుతుం దన్నారు. కానీ దీనిలో పట్టు సాధించిన వారికి మరింత విశిష్ట అవకాశాలు లభిస్తాయ న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారా యణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారివారి రంగాల్లో చోటు చేసుకున్న మార్పులను వారికి తెలియ జేసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, విభాగాధిపతి పి.రవీంద్ర, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కళాశాల లోని విద్యార్థులకు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ రవి (ఐబ్యాంకు) తమ సిబ్బందితో సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 350 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ పి లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ. పతంజలి శాస్త్రి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ గుడివాడ కృష్ణ కిషోర్, ఎస్ హెచ్ ఆర్ సి నేషనల్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ అజయ్ కుమార్, కళాశాల విభాగాధిపతులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్స్, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

మోడీని సాగనంపండి... దేశాన్ని కాపాడండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి
- 9న చలో విజయవాడకు పిలుపు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మోడీ ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 9 విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముందుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి మాట్లాడుతు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నులభారాలు మోపుతూ, కార్మికులను బానిసలుగా మార్చేందుకు 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని, 3 వ్యవసాయ చట్టాల రూపంలో రైతాంగ భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం తీసుకొచ్చే విశాఖ ఉక్కు, ఎల్ఐసి, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటు దోపిడీదారులకు అప్పగించేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్నారు. 8

మాట్లాడుతున్న చౌటపల్లి రవి

ఏళ్ల కాలంలో ఆరు లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయని, వీటిలో పనిచేసే లక్షలాదిమంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. భారతదేశం మోడీ హయాంలో ఆకలి సూచికలో బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలకంటే వెనుకపడినట్లు ప్రపంచ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. నిరుద్యోగాన్ని, అధిక ధరలను, ఆహార సంక్షోభాన్ని మోడీ ప్రభుత్వం పరిష్కారం చేయలేక, ప్రజల ఐక్యతకు భంగం కలిగించే వివక్షపూరిత సిఏఏ, ఎన్ఆర్సి, యుసిసి చట్టాలను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని, ఇందులో భాగంగానే మణిపూర్ రాష్ట్రంలో వందల సంవత్సరాలుగా కలిసున్న మైతే, కుకి ప్రజల మధ్య ఎస్టీ రిజర్వేషన్ల సమస్యను సష్టించి మరణహెూమనికి కారణమయ్యారన్నారు. ఆగస్టు 9 విజయవాడలో క్విట్ ఇండియా స్ఫూర్తితో జరిగే జరిగే మహా ధర్నాకు వేలాదిమందిగా కార్మికులు ,ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఓఎల్ రావు ,ఎల్ఐసి యూనియన్ నాయకులు జి .కిషోర్ కుమార్ ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ దేవేంద్ర, ఎలక్ట్రికల్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ నాయకులు మణిపాల్ ,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి .ధనశ్రీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి, కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. వి. గోపాలరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి. పవన్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బి .సుబ్రహ్మణ్యం ,ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం. పోలినాయుడు, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దుర్గారావు, సెంట్రల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు టి .చంద్రపాల్, ఆక్వా రంగం నాయకులు మాజేటి. శివ శ్రీని వాసరావు , సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ .జయ రావు, బిఎస్ఎన్ఎల్ నాయకులు ఎండి .యూనస్ పాల్గొన్నారు.

తండ్రికి కాంస్య విగ్రహం

- ప్రేమను చాటుకున్న కుమారుడు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఉన్న ఈ రోజుల్లో కన్న తండ్రి మీద ప్రేమను మర్చిపోకూడదని కాంస్య విగ్రహం ఏర్పాటు చేశాడు ఓ కొడుకు. తన సొంత పొలంలో విగ్రహం పెట్టి తన ప్రేమను చాటు కున్నాడు. ఈ వైనం బాపులపాడు మండలం కొత్త రెమల్లిలో జరిగింది. ఆ గ్రామానికి చెందిన దొండపాటి సుబ్బారావు గత సంవత్సరం క్రితం కాలం చేసాడు. సుబ్బారావు కుమారుడు దొంద పాటి శ్రీ రంగ శ్రీనివాసరావు(శ్రీశ్రీ) తన తండ్రి జ్ఞాపకం రేమల్లి గ్రామంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావునీ చూసిన గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో కూడా ఇలా చేసే కొడుకులు ఉన్నారా అని ఆశ్చర్యానికి లోనయ్యారు. తండ్రి అస్తి ఎంత ఇచ్చారా అని ఆలో చించే కొడుకులు ఉన్నారు కానీ తండ్రి పై ఉన్న ప్రేమ నిరూ పించిన శ్రీనివాసరావు పలువురికి ఆదర్శమని గ్రామస్తులు పేర్కొన్నారు.

కాంస్య విగ్రహం ప్రారంభిస్తున్న దశ్యం

నేత్రదానం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని యాకమూరు గ్రామానికి చెందిన అంగల కుదురు స్వర్ణ కుమారి (72) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. కళ్ళను ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. కుమార్తెలు కంచర్ల భవాని, కోడూరు ధనలక్ష్మి, కోడలు రమణ, అల్లుళ్ళు సూరిబాబు, రవికుమార్ మనవడు దినేష్ల సహకారంతో నేత్రదానం జరిగింది.ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి విజయవాడ నుంచి ప్రవీణ్ కుమార్ నేత్రాలు సేకరించారు. తలశిల రఘు శేఖర్,సుదర్శి మానవతా సంస్థ నాగాయలంక నుంచి పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని బొర్ర నటేష్ కన్వెన్షన్ హాలులో శనివారం ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యారమ్స్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రా మయ్య నాని, జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి విశాఖపట్నం చెందిన సిహెచ్ జనార్ధన్‌రెడ్డి, రెండో బహుమతి గుంటూరుకి చెందిన ఎస్డిఎండి సాదిక్, మూడో బహుమతి విశాఖపట్నంకు చెందిన వైఎస్ డి రమేష్, నాలుగో బహుమతి గుంటూరు చెందిన ఏ రవీందర్ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్యారమ్స్ సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీజ్, కష్ణాజిల్లా క్యారమ్స్ ప్రధాన అధ్యక్షులు గుగ్గిళ్ళ శివరామకష్ణ, ఉపాధ్యక్షులు గౌర హరి కృష్ణంరాజు, కార్యదర్శి జైపాల్ సింగ్, ఉప కార్యదర్శి ఎండి సర్దార్ రహీం, కోశాధికారి విన్నకోట ప్రసాద్, కొల్లూరి దినేష్ కుమార్, ఈసీ మెంబర్స్ శ్రీధర్, జి సుధీర్, చిట్టా రామకృష్ణ, ఆచంట రవికుమార్, ప్రముఖ క్యారమ్స్ ఆటగాళ్ళు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'వికాస్' ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని సావరగూడెం గ్రామానికి చెందిన లంకా వికాస్ సోమవారం జరిగిన సిప్ అబాకస్ రాష్ట్రస్థాయి మానసిక గణిత విశ్లేషణ – అబాకస్ మరియు బ్రెయిన్ జిమ్ పోటీలలో లెవెల్ 4ఎలో రన్నర్ గా నిలిచి ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 900 మంది విద్యార్థులు పాల్గొనగా గన్నవరం మండలానికి చెందిన వికాస్ ప్రతిభ చాటడం అభినందనీయమని విద్యావేత్తలు కొనియాడారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పోటీలలో తెలంగాణ రాష్ట్ర సిప్ అబాకస్ హెడ్ భరత్ చేతుల మీదుగా వికాస్ ఈ బహుమతిని అందుకున్నారు.

పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు సహకారంతో గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో వేమవరంలో జరుగుతున్న పూడికతీత పనులను నాయకులు సోమవారం పరిశీలించారు. గుడ్లవల్లేరు మండల నాయకులు అడుసుమిల్లి రామ్మోహన్ రావు , దింట్యాల రాంబాబు దానేటి సన్యాసిరావు వాసి మురళి కష్ణ ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మణిపూర్ మానవీయ సంఘటనకు నైతిక బాధ్యతవహిస్తూ మణి పూర్ ముఖ్యమంత్రి, కేంద్ర హెూం మంత్రి, ప్రధాన మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ మరియు ప్రజా సంఘాలు, సిఐటియు అఖిల భారత మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కోనేరు సెంటర్ లో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ కష్ణా జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ మణిపూర్ లో జాతుల మధ్య మారణ హెూమాన్ని అరికట్టాలని, అక్కడ ప్రజల మధ్య శాంతి,రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ లో మే మూడో తారీఖున హింస ప్రారంభమైతే 90 రోజులు వరకు ప్రపంచానికి తెలియకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నాయన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ అనేక వీడియోలు ఉన్నాయని దానివల్ల నెట్ కనెక్షన్ చెక్ చేయడం జరిగిందని అనటం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. దాదాపు మూడు నెలల పాటు అరాచకం రాజ్యమేలుతుంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం పక్షవాతం వచ్చినట్లుగా అచేతనంగా ఉండిపోయిందని వెంటనే అక్కడ ప్రజలకు శాంతిని కలిగించాలని డిమాండ్ చేశారు.ఐద్వా కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి వి జ్యోతి మాట్లాడుతూ మణిపూర్ లో శాంతి సామరస్యాన్ని పునరుద్ధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే గట్టి చర్యలు తీసుకోవాలని లేనిచో, దేశభద్రతకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నం అవుతాయని జాతుల మధ్య వైరాన్ని వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి. శర్మ మాట్లాడుతూ మణిపూర్ లో మహిళలపై జరిగిన సంఘటన అమానుషమైనదని, కుక్కి మొయితీల మధ్య వైరాన్ని పరిష్కరించాలని, బిజెపి మతోన్మాదాన్ని ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయ రావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు టి. చంద్రపాల్, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బూర. సుబ్రహ్మణ్యం, సి హెచ్ జయరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి కే సుజాత, పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎండీ యూనస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి పవన్,ఎంఏ బెనర్జీ ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** మణిపూర్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ స్థానిక కోనేరు సెంటర్లో సోమవారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. అనంతరం కోనేరు సెంటర్ నుండి కష్ణాజిల్లా దైవ సేవకుల జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టిన శాంతి ర్యాలీలో బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని, ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ విక్టర్ ప్రసాద్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, వైసీపీ నాయకులు పేర్ని కిట్టు, టిడిపి నాయకులు కొనకళ్ళ బల్లయ్య, వర్ల కుమార్ రాజా, జనసేన నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకష్ణ, క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొని ప్రసంగించారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంతో పాటు అక్కడ క్రైస్తవులకు రక్షణ, స్వేచ్ఛ కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోని శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం పార్లమెంట్ స్థాయి పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణాజిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఈఎఫ్ అధినేత బిషప్ ఇమ్మానుయేలు రెబ్బా, బెరకా చర్చ్ బి కిరణ్ పాల్, గుడిసేవ ప్రదీప్, నాగిశెట్టి డాని, కొండేటి రాజేష్, కొండేటి డానియల్ రాజు, తాత జకరయ్య, ఉజ్జీవం, మండలి కిరణ్, కోట ప్రసాద్, డిఎస్ విజయ్ కుమార్, మోపిదేవి ఇష్మాయేల్, చల్లపల్లి మరియ కుమార్, సుదర్శన్ మోజెస్ కనగాల, పి సాల్మన్ రాజు, కన్వీనర్ మేక విజయ రాజు, అర్సీయం ఫాదర్ స్వామినాదం, ఇతర నాయకులు, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అన్ని డినామినేషన్స్ చెందిన పాస్టర్లు, ఉపదేశులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి :** మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న మారణకాండ తక్షణమే ఆపాలని క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి క్రైస్తవుల సంఘాల ఆధ్వర్యంలో వందలాదిగా పాస్టర్లు, విశ్వాసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ, మోపిదేవి మండలాలను ర్యాలీగా చల్లపల్లి ప్రధాన కూడలికి చేరుకున్నారు. చల్లపల్లి సెంటరులో వక్తలు ప్రసంగించారు. అనంతరం ఘంటసాల మండలం నుంచి వచ్చిన ర్యాలీ కూడా కలుపుకొని మచిలీపట్టణం వరకూ శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అక్షయ డెవలపర్స్ చైర్మన్ మాదివాడ వెంకటకష్ణ (క్రిష్టియన్), మేడికొండ మరియకుమార్, ఐఆర్ఈఎఫ్ – రేపల్లె అధినేత రెబ్బా ఇమ్మానుయేల్, గుడిసేవ ప్రదీప్ కుమార్, మండలి కిరణ్, కోట ప్రసాద్, డీఎస్ విజయవాడ కుమార్, గోల్కొండ డేవిడ్, ప్రేమ్ కుమార్, వినయ్, శీరం సుందర్ సింగ్, వందలాదిగా పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మణిపూర్‌లో గిరిజన, కుకీ తెగలపై జరుగుతున్న మారణకాండ ఖండిస్తూ దళిత సంఘాల ఐక్యవేదిక సంఘం డిమాండ్ చేసింది. ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్లో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పలువు దళిత నాయకులు మాట్లాడుతూ దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు కంచర్ల సుధాకర్, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పెయ్యల సురేష్ బాబు, ఐక్య వేదిక నాయకులు జుజ్జువరపు ప్రశాంతి, దారం నిరంజన్, చాట్ల ప్రదీప్, గురజా సాంబశివరావు, కెవిపిఎస్ నాయకులు మేకల అనిల్, సభ్యులు దారా సత్యనారాయణ పి శ్రీనివాసరావు, ఎల్.కొండలరావు, డి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కోనేరు సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

మచిలీపట్నంలో..

గుడ్లవల్లేరులో...

చల్లపల్లిలో...

మొదటిపేజీ తరువాయి

జెవివి నాయకులు జంపా కృష్ణ కిషోర్ మృతి

బ్యాంక్ ఆఫీసర్స్ యూనియన్ కార్యదర్శిగా సేవలందించారు. తెలుగు రాష్ట్రాల్లో హేతువాద, నాస్తిక ఉద్యమం, జెవివి సైన్స్ ఉద్యమాలతో ఆయన అందరికీ సుపరిచితులు. రెండేళ్ల క్రితం విజయవాడలో జెవివి జాతీయ మహాసభలు నిర్వహించారు. ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో సేవలందించారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ సభ్యుడిగా, ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు కూడా ఉన్నారు. విజయవాడ ఫిల్మ్ సొసైటీ ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు హంగేరియన్, ఇతర అంతర్జాతీయ అవార్డు చిత్రాలను విజయవాడ వాసులకు ఉచితంగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మూఢ నమ్మకాలులకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్య పరుస్తూ సైన్స్, సాహిత్యం ప్రచారంలో, అలాగే స్కూల్ విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహణలో కీలక పాత్ర వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన భౌతికదేహాన్ని అయోధ్య నగర్‌లోని స్వగృహంలో ఉంచారు. జంపా కోరిక మేరకు భౌతికదేహాన్ని మంగళవారం ఉదయం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీకి అప్పగించనున్నట్లు ఆయన కుమార్తె అరుణ తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జెవివి నాయకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, టివి.రావు, పాపులర్ సంస్థ అధినేత చుక్కపల్లి అరుణ్ కుమార్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, హేతువాద సంఘం అరుణకుమార్‌తోపాటు పలువురు రాజకీయ నేతలు, జెవివి, హేతువాద సంఘాల నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మోడీ భజన మాని...కడప ఉక్కుపై గళమెత్తండి

జగన్ తాను కడప బిడ్డనని చెప్పుకుంటూ ప్రధాని మోడీని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నేతలు కె.దుర్గారావు,పి.కృష్ణ, కె.సరోజ, వై.సుబ్బారావు, బి లక్ష్మణ, భూలోకం, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, నాయకులు ఎం.వి.సుధాకర్, ఎఐటియుసి నాయకులు సాంబశివరావు పాల్గొని విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు వినతిపత్రం సమర్పించారు.

5లోగా ఎంబ్రాయిడరీ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు 7వ తేదీ నుండి మిషన్ ఎంబ్రాయిడరి శిక్షణా కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని ఎంబివికె మహిళా శిక్షణా విభాగం ఇన్చార్జి పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిక్షణా విభాగం ద్వారా టైలరింగ్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తున్నామని తెలిపారు. వీటితోపాటు ఇప్పుడు కొత్తగా మిషన్ ఎంబ్రాయిడరి శిక్షణ కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ప్రతి రోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూడు నెలలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఆగస్టు 5వ తేదీలోపు ఎంబివికె కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 0866-2578044, 9490098021 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, మంగళగిరి
O.S.N0.150/2021

Between:
రేల సుధాకర్ రాజు ...వాది
మరియు
నరెడ్ల రవి కుమార్ రెడ్డి ...ప్రతివాది
టు:**ప్రతివాది**
నరెడ్ల రవి కుమార్ రెడ్డి, తండ్రి అంజి రెడ్డి,
నివాసము: డోరు నెం.15-231, ఎస్.వి.ఎస్.నగర్,
మైలవరం-521230

పై నెంబరు దావాను ఇందలి వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావా ప్రతివాది హాజరు నిమిత్తం ది.21-09-2023వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి ప్రతివాది ది.21-09-2023వ తేదీ ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరై వారి అభ్యంతరములు తెలయచేసుకొనవలెను. లేని యెడల ప్రతివాది పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

మంగళగిరి
తేది:31-07-2023

(కోర్టు వారి ఆదేశంతో)
పి.ప్రతాప్,
వాది తరపు న్యాయవాది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో నందిగామ:
O. S. No. 243/2019

Between:-
గొర్నెని రామలింగేశ్వరరావు, S/o సీతారామయ్య,
R/o విజయవాడ - వాది
మరియు
1. భూమిజ ఆర్గానిక్స్ ప్రై.లిమిటెడ్,
Rep.by.its Managing Director,
దుగ్గినేని భాస్కరరావు, S/o వెంకయ్య,
నందిగామ టౌన్, మండలం.
2. దుగ్గినేని భాస్కరరావు, S/o వెంకయ్య, మేనేజింగ్ డైరెక్టర్, R/o శనగపాడు రోడ్డు, నందిగామ టౌన్, మండలం ...ప్రతివాది నెంబరు 1,2

పైన తెలిపిన వాది వారు మీపై ప్రాంశరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై నెంబర్ దావా దాఖలు చేసి యున్నారు. మీ ప్రతివాదులుగా చూపబడిన నం. 1 కంపెనీ మరియు నం. 2 కంపెనీ తరఫున సంతకం చేసి నోటు ఇచ్చిన మీకు కోర్టు నుండి మరియు పోస్టల్ ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిన మీరు పై అడ్రస్ లో ఉండి ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకోవడం లేదు. కావున కోర్టు వారు సదరు విషయమును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చినారు. పై నెంబర్ దావా వాయిదా 7- 8-2023కు వేసినారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని కోర్టులో ఉదయం గం. 10:30 ని. లకు హాజరై సమాధానం ఉన్నచో తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
వాయిదా తేదీ :7-8-2023. ఇట్లు
ఈశ్వర ప్రగడ రంగారావు,
మట్టా ప్రసాదు,
నందిగామ **ఎ.విజయభాస్కర్,**
18-7-2023. **న్యాయవాదులు, నందిగామ.**

GENERAL PUBLIC NOTICE

The General Public are hereby informed that our client Sri Nallamolu Satyanarayana S/o Reddaiah, R/o Flat No. 221, Lakshmi Apartment. SBH □C□ Colony, Saidabad, Hyderabad has filed a suit in O.S. No. 1409/2021 on the file of the Principal Junior Civil Judge at Vijayawada claiming that he is the only legal heir and successor to the estate of the deceased Nallamolu Balakoteswara Rao and his wife late Smt. Nallamolu Girilakshmi. The said suit is pending before the Hon□ble court and coming up for hearing.

If anybody is having any objection claim, interest or dispute in granting the above succession and legal heirship from the Hon□ble court, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/ claims/ details of dispute□s **within seven (7) days** from the date of this publication, failing which my client will proceed to obtain the order of Succession or Legal Heir declaring him that he is the Legal Heir and Successor to the estate of the deceased from the Hon□ble court as if there are no objections/disputes in respect of the claim and thereafter no claims/ objections / disputes will be entertained.

//By order of the Court //
Hearing Date: 11-08-2023 **Sd/--**
M/s Chiluveru Markondaiah,
Smt. Chiluveru Madhavi
Advocates,
D.No. 29-1-30A, Sree Sarada Towers,
Seshadri Sastry Street, Governorpet,
Vijayawada- 520002.
Cell : 9440524224, 9441748224.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో నందిగామ
OS. No. 129/2017

Between:-
పిడతల అలిసమ్మ,w/o వెంకటేశ్వర్లు,R/o ముచ్చింతాల గ్రామం, పెనుగంచిప్రోలు మండలం ...వాది
మరియు
యామర్తి లక్ష్మీబాయి మరియు 4 అదర్స్...ప్రతివాదులు
ప్రతివాది నెంబర్ 2:
యామర్తి రామదాసు. S/o (L), ధానమ్మ, R/o ముచ్చింతాల గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై తెలిపిన వాది వారు మీపై కుటుంబ ఆస్తుల పార్టీషన్ కొరకు పై నెంబర్ దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావా నందు వాది కోర్టు నుండి మరియు పోస్టల్ ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినా మీరు పై అడ్రస్ లో ఉండి ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకోవడం లేదు. కావున కోర్టు వారు సదరు విషయమును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చినారు. పై నెంబర్ దావా వాయిదా 7- 8- 2023 కు వేసినారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా కాని, న్యాయవాది ద్వారా కాని కోర్టులో ఉదయం గం. 10:30 ని. లకు హాజరై సమాధానం ఉన్నచో తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున దావాను తీర్మానించబడును.

(By Court Order)
వాయిదాతేది :7-8-2023 **ఇట్లు**
ఈశ్వర ప్రగడ రంగారావు,
నందిగామ **ఎ.విజయభాస్కర్,**
31-7-2023. **న్యాయవాదులు నందిగామ.**

IN THE COURT OF THE VI ADDL., SENIOR CIVIL JUDGE, VIJAYAWADA.
O.S.No. 197 of 2019

Between:
1. Chodavarapu Subba Rao
S/o Ch. S. M. Sarma.
2. Smt. Chodavarapu Lakshmi,
W/o Ch. Subba Rao ...Petitioners/Plaintiffs
And
1. Smt. Malladi Neelima, W/o late. Malladi Seetaramaiah. And Seven others.,
... Respondents/ Defendants.

To,
Respondent :
R.6) Smt. Inturi Nagendramma wife of Inturi Sambi Reddy (late) Hindu,aged 65 years, House wife, Door No:41-1/10-15, Nehru Nagar, Kolla vari veedhi, Krishna Lanka, Vijayawada.

NOTICE

Please take notice that the plaintiff have instituted the above suit against the defendants seeking for the relief of declaration and other reliefs. Due to the demise of the 4th defendant who is your husband in the suit the plaitniffs have filed three Petitions vide I.A.Nos. 750/22, 751/22 and 752/22 respectively for condonation of delay, Abetment set a side and to impleaed Legal Representatives of Deceased 4th defendant as defendants 6 and 7 in the main suit.

The Hon'ble Court has sent notices number of times to you , but you did not receive the notice . Hence as per orders of the Hon 'ble court notice is send to you through this paper Publication . Hence you are here by directed to appear before the Hon'ble Court on 04-08-2023 (Friday) without fail, else the matter will be decided at your absence as per law.

// By Order //
Date of Hearing : 04-08-2023 at 10-30 A.M.
Vijayawada,
Dt:27-7-23 **By:**
Sri. L.L.Narasimham,
Advocate for Plaintiff,
Bhavanipuram, Vijayawada-12 .
Cell: 94903 66665.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.163/2023 in O.S.No.153/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Padmasri and 4 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.159/2023 in O.S.No.78/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Siva Satyanarayana (died) and 5 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.160/2023 in I.A.No.505/2018 in O.S.No.78/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Siva Satyanarayana (died) and 5 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియ పరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించ బడునని యిందు మూలముగా మీకు తెలియజేయడ మైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.164/2023 in I.A.No.1094/2018 in O.S.No.153/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Padmasri and 4 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.161/2023 in O.S.No.74/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Siva Satyanarayana (died) and 5 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AVANIGADDA
I.A.No.162/2023 in I.A.No.453/2018 in O.S.No.74/2018

Between:
Chebrolu Venkateswara Rao ...Petitioner/Plaintiff
Vs
Bolem Siva Satyanarayana (died) and 5 Others ...Respondents
To
R5-Palagani Siva Naga Lakshmi
W/o Samba Siva Rao, Hindu, aged about 42 Years, Properties, R/o Vuyyuru (V), Vuyyuru (MD), Krishna District.

పై నెంబరు దావాలోని పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.02-08-2023 సం॥ తేది నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు ప్లీడరు గారు గాని హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవనిగడ్డ,
ది.31-07-2023 ఇట్లు
సనకా రఘు రామప్రసాద్, బి.కాం.,బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్:9949988835.

ప్రకటన
మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం.28/2015

బిట్వీన్:
నరహరిశెట్టి భాగ్యలక్ష్మి ...వాది
అండ్
1) దారపురెడ్డి ఉమ, తండ్రి మధుకృష్ణ,
డోరు నెం. 16-43/3, ఫ్లాట్ నెం.104, మీనా రెసిడెన్సీ, మౌలా నగర్, ఆంధ్రా హాస్పటల్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ డి.14
2) దారపురెడ్డి దినేష్, తండ్రి మధుకృష్ణ,
డోరు నెం. 16-43/3, ఫ్లాట్ నెం.104, మీనా రెసిడెన్సీ, మౌలా నగర్, ఆంధ్రా హాస్పటల్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ డి.15
డి 14, డి 15 మైనర్లు అయినందున గార్డియన్‌గా తల్లి 16వ ప్రతివాది
3) దారపురెడ్డి విజయ, భర్త మధుకృష్ణ,
డోరు నెం. 16-43/3, ఫ్లాట్ నెం.104, మీనా రెసిడెన్సీ, మౌలా నగర్, ఆంధ్రా హాస్పటల్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ డి.16 ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులపై దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపై పార్టీషన్ కొరకు పై కోర్టులో దావా దాఖలు చేయగా సదరు దావాలో డి 14, డి 15, డి 16 ప్రతివాదులకు దావా నోటీసు నిమిత్తం ది.02-08-2023వ తేదిన వాయిదా అయి వున్నది. కావున సదరు ప్రతివాదులు ఆ రోజు ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా:02-08-2023

ఇట్లు
శ్రీ వల్లభనేని రామారావు, యం.కాం., ఎల్.ఎల్.బి.,
శ్రీ దామెర్ల శివ నాగరాజు, బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
వాది తరుపున అడ్వకేట్స్, అవనిగడ్డ.

పంటల నష్టంపై వెంటనే సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల ఎన్యుమరేషన్ వెంటనే మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం .వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పంట నష్టం ఎన్యుమరేషన్, ఓటిఎస్, కళ్యాణమస్తు స్వాతంత్ర దినోత్సవ ప్రసంగం, మంత్రి సందేశం, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు చాలా నష్టపోయారని వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దెబ్బతిన్న పంటల నష్టం ఎన్యూమరేషన్ వెంటనే చేపట్టి ప్రభుత్వానికి నివేదికలు పంపిం చాలన్నారు. పంట కాలువలు, మురుగు కాలువల్లో పూడిక, గుర్రపు డెక్క, తుంటికాడలు తొలగింపు పనులు ఏ మేరకు జరుగుతున్నాయో ప్రతిరోజు పర్యవేక్షిం చాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆగస్టు 15వ తేదీ లోగా ఆ పనులన్నీ పూర్తి కావాలని సూచించారు. వన్ టైం సెటిల్మెంట్ పత్రాల రిజిస్ట్రేషన్ పనులు పెండింగ్లో ఉన్నా యని వాటన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. కళ్యాణ మస్తు, షాది తోఫా పథకాల కింద 730 దరఖాస్తులు వచ్చాయని అవి ఎంపీడీవో లాగిన్ లో పెండింగ్లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిశీలించి మంజూరుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆగస్టు 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనున్నారని చెప్పారు.

గ్రామ,వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సమన్వయకర్తగా రవికిషోర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా సమన్వయకర్తగా తాళ్లపాలెం -1 సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ రవికిషోర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి జానీపాషా ఆదేశారు జారీ చేసారు. రవికిషోర్‌కి ఏపిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శివ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికిషోర్ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగుల సంక్షేమం కోసం తాను ప్రత్యేక కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జానీపాషా, గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి రత్నం తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో జరిగే పనులకు సమాచారం ఇవ్వరా...

- ఉయ్యూరు కౌన్సిల్‌లో అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వార్డుల్లో జరిగే పనుల సమాచారం ఇవ్వరా.. అజెండాలో అంశాలు తీర్మానం అమోదించడానికేనా తామున్నది అంటూ అధికారపార్టీ వైసీపి 6వ వార్డు కౌన్సిలర్ గోనమదన్ అధికారులను నిలదీశారు. నగరపంచాయతీ కార్యాలయ సమావేశ హాల్లో సోమవారం చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండాలో అంశాలు తీర్మానించడంపై కౌన్సిలర్ మధన్ అధికారులు, చైర్మన్ను ప్రశ్నించారు. వార్డులో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నప్పుడు మాత్రమే సమాచారం ఇస్తున్నారే కాని ఆపనులు అంజెండాలో పెట్టేముందు తమకు ఏమి సమాచారం ఉండటంలేదని వాదిస్తున్న సమయంలో టీడీపీ కౌన్సిలర్లు బూరెల రమణ, పలియాల శ్రీనివాస్, పంద్రాజు సుధారాణి మదనక్కు మద్దతు పలుకుతూ లేచి నిలబడి మావార్డుల్లో పనుల గురించి కూడా తమకు తెలియడం లేదని గొంతు కలిపారు. చైర్మన్ ఒక్కరికే తెలిస్తే సరిపోతుందా తమకు తెలియ నవసరం లేదా అని మదనకు వత్తాసు పలికారు. అందరికి సమాచారం ఇస్తామని కమిషనర్ వెంకటేశ్వరరావు, ఏఈ రాజేశ్ హామి ఇవ్వడం తో వివాదం సద్దుమణిగింది. వార్డులో వీధిలైట్లు సరిగా వెలగడం లేదని 20వ వార్డు కౌన్సిలర్ సుధారాణి, సుందరమ్మ పేటలో భూమిలో ఉన్న త్రాగునీటి పైప్ లైన్ పాడై పోవడం వల్ల త్రాగునీరు కలుషితం అవుతుందని, కొత్త పైపులైన్ వేసి ప్రజలు రోగాల భారిన పడకుండా చూడాలని 14వ వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి సమావేశం దష్టికి తీసుకువచ్చారు.

'స్పందన' అర్జీలకు పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎలాంటి జాప్యం చేయకుండా నిర్ణీత సమయానికే అర్జీలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్పందన సమావేశ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి ఎమ్.వెంకటేశ్వర్లు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డి, బందరు ఆర్డీవో ఐ.కిషోర్ లతో కలసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ ప్రజలు జిల్లా నలుమూలల నుంచి వస్తున్నారని, ఆయా శాఖల అధికారుల దష్టికి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. ఈ క్రమంలో అర్జీల సమస్యలపై ఆయన జిల్లాలోని ఆయా మండలాల తాహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.

పెడన కౌన్సిల్ సమావేశం రసాభాస

ప్రజాశక్తి-పెడన : పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం రసాబసగా సాగింది. మున్సిపల్ అధికారుల పనితీరుపట్ల మున్సిపల్ ప్రతిపక్ష కౌన్సిలర్ మట్ట శివనాగపావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయకాలంలో తీయవలసిన డ్రైనేజీ ఫీల్డ్ వర్క్‌ను ఇంతవరకు తీయబోవటంపై అభ్యంతర వ్యక్తం చేశారు. ఫీల్డ్ షీల్డ్ పీకుపోవడం వలన ఈ వర్షాకాలంలో డ్రైనేజీలు పొంగి పొరలి రోడ్లన్నీ జలమయ్య అని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష జనసేనకౌన్సిల్ సభ్యురాలిపై వైసీపీ కౌన్సిలర్లు 17వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్ , ఏడవ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్‌లు ఎదురుదాడి చేశారు. ఈ మేరకు పురపాలక సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్‌అధ్యక్షతన జరిగింది. ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన తొలిఅత్యవసర కౌన్సిల్ సమావేశం ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండాలో మొత్తం 19 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఎజెండాలోని 9వ అంశం డ్రైనేజీ సమస్యపై జనసేన కౌన్సిల్ సభ్యురాలు ప్రశ్నించింది. దీంతో మున్సిపల్‌ఏఈ టెండర్ రూల్స్ ప్రకారమే జరిగిందని సమాధానం చెప్పారు. అనంతరం 17వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్ మెగావాటర్ ప్లాంట్ పనులు నిలిపివేయడంపై కమిషనర్ను ప్రశ్నించారు. అనంతరం కొన్ని అంశాలపై ప్రశ్నిస్తున్న జనసేన సభ్యురాలిపై కౌన్సిల్ సభ్యులు సమాధానం చెబుతూ అన్ని వార్డుల లాగానే జనసేన సభ్యురాలి వార్డు కు సంబంధించిన 12వ అంశం డ్రైనేజీలకు సంబంధించిన అంశం కూడా ఎజెండాలో ఉందని అన్నారు. పట్టణ అభివృద్ధి పనులకు జనసేన కౌన్సిల్ సభ్యురాలు అడ్డుపడటం సమంజసం కాదని అన్నారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ మహేంద్ర కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

రైతుల పక్షాన ఉద్యమం : వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : రైతుల సమస్య లపై అధికారులు స్పందించకుంటే రైతుల పక్షాన ఉద్యమం తప్పదని టిడిపి నేత పెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో టిడిపి నేత వెనిగండ్ల రాము సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల విజ్ఞప్తుల మేరకు పాలకోడు పంట కాలువ పూడికతీతకు సొంత ఖర్చులతో ప్రొక్లైన్ ఏర్పాటు చేశారు. కష్టాల్లో ఉన్న తమను అధికార పార్టీ నాయకులు ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన సమస్యలే దర్శనమిస్తున్నాయని, పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. వారం రోజులుగా పంట పొలాల్లో నీళ్ళు ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీలకు అతీతంగా ఈ నెల 2వ తేదీన రైతుల సమస్యలపై ఆర్డీఓ కు వినతి పత్రం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోటూరు గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలను రైతులు పాటించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : అధిక వర్షాల కారణంగా నీటి ముంపుకు గురైన పొలాల రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి కె.మురళీకష్ణ తెలిపారు. సోమవారం చిట్టూరు, యండకుదురు గ్రామాల్లో నీటమునిగిన వరి నారు మడులు, వెదజల్లిన పొలాలు, నాట్లు వేసిన పొలాలను రైతులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ 15 రోజుల నుంచి 30 రోజుల లోపు వరి నారుమడులు, వెదజల్లిన పొలాలు 5 రోజులపాటు నీటిలో మునిగి ఉంటే మొక్క దెబ్బతినే శాతం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంత మేరకు నీటిని బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని, 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా, 1 కిలో పొటాష్ ను వేసిన యెడల వారం రోజులలో కొత్త ఆకులు చిగురిస్తాయన్నారు. త్వరాత నారుమడి కుళ్లిపోకుండా లీటరు నీటికి 1 గ్రాము చొప్పున కార్బండిజమ్ (బావిస్టిన్) మందు పిచికారి చేసుకోవాలన్నారు.15 నుంచి 30 రోజులు గల వెదజల్లిన పొలాల్లో మునక తర్వాత ఒక ఎకరాకు 10 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ను చల్లుకోవటం ద్వారా మెరుగైన ఫలితాలను పొంద వచ్చునని తెలిపారు.

మారని విద్యాశాఖ పనితీరు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యా శాఖలో కొంతమంది అధికారుల పనితీరు పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వినబడుతున్నాయి. ముఖ్యంగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఉత్తర్వుల జారీలో ప్రతిసారి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమయానికి ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉపాధ్యాయ వర్గాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలో ఇద్దరు ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి జూలై నెలాఖరుకు ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. కానీ జూలై ముగిసిన వారికి ఉత్తర్వులు అందలేదు. నిబంధనల ప్రకారం వీరికి ఆర్‌జెడి ఉత్తర్వులు మంజూరు చేస్తారు. ఆ ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారులు ద్వారా వారికి పంపిస్తారు. ఇక్కడ ప్రాధానోపాద్యాయులు ఆర్‌జెడి కార్యాలయంలో జూలై 25 నే వారి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఉత్తర్వులు మంజూరు చేస్తూ జిల్లా విద్యాశాఖ కు ఆదేశాలు అందాయి వాటి పై సంబంధిత అధికారులు సంతకాలు చేయడానికి సమయం లేకో మరి ఏ కారణం చేతనో వారికి సమయానికి ఉత్తర్వులు అందించలేదు. గతంలో కొంతమంది ఉపాధ్యాయుల విషయంలో ఇలానే జరిగింది. మళ్ళ ఇప్పుడు ఇదే తీరు దీంతో విద్యాశాఖ పనితీరు పై ఉపాధ్యాయ వర్గాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి.

పిఎం రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్-2023 అవార్డుల కోసం 18 సంవత్సరాల లోపు బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కష్ణాజిల్లా కలెక్టర్ పి రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానంగా క్రీడలు, సామాజిక సేవా రంగం, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక సాంప్రదా యాలు తదితర రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలబాలికలు ఆగస్టు 31 తేదీ లోపు https: awards.gov.in అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

చలసాని ఆంజనేయులుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్‌జంక్షన్ పాల శీతల కేంద్రం ఆఫీసు నందు చైర్మన్ చలసాని ఆంజనేయులు అమెరికా ప్రయాణం ముగించుకొని ఇండియా కు వచ్చిన సందర్భంగా హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని సంఘ అధ్యక్షులు పాల శీతల కేంద్రం వద్ద పూల మాలలతో, బొకేలతో, శాలువాలతో స్వాగతిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని జిల్లా యూనియన్ ఫీడ్ కమిటీ సభ్యులు, దోసపాడు సంఘ అధ్యక్షులు అయిన తుమ్మల రామారావు, కొయ్యూరు, రంగయ్య అప్పా రావుపేట, తిప్పనగుంట, సీతారామపురం, గోగులంపాడు , జంగం గూడెం, గొల్లపల్లి, కొత్తపల్లి, మీర్జాపురం, పెదపాటి వారిగూడెం, కోడురూపాడు, వీరవల్లి, సింగన్నగూడెం, రంగన్నగూడెం, బాపులపాడు, కొమ్మూరు , వేలేరు సంఘముల అధ్యక్షులు , వేతన కార్యదర్శి ు పాల్గొన్నారు .

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటీవల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కష్ణాజిల్లా రైస్ సంఘం అధ్యక్షులు రాజులపాటి రామాంజనేయులు అన్నారు. సోమవారం ఆయన పమిడిముక్కల మండలంలోని వీరంకులాకు వద్ద మాట్లాడుతూ పమిడిముక్కల మండలంలో కపిలేశ్వరపురం, అమీనాపురం, కష్ణాపురం, చోరగుడి తదితర లోతట్టు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. అతివష్టి, అనావష్టి లాగా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. వ్యవసాయం చేసే వారిలో 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పిఎసిఎస్ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి : ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి సారధ్యంలో సహకార వ్యవస్థ సుసంపన్నమైందని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి అన్నారు. మోపిదేవి మండలం మెరకనపల్లిలో కేడీసీసీ బ్యాంకు నిధులు రూ.22.15 లక్షలతో నూతన పీఏసీఎస్ భవనం నిర్మాణానికి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, చైర్ పర్సన్ తాతినేని పద్మావతి శంకుస్థాపన ఆదివారం చేశారు. జగన్ సహకారంతో జిల్లాలో కేడీసీసీ శాఖలకు స్వంత భవనాల నిర్మాణం, సొసైటీలకు నూతన భవనాల నిర్మాణం వేగవంతంగా సాగుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు ద్వారా రైతు బిడ్డలు విదేశీ విద్యకు రుణాలు, వ్యవసాయానికి అత్యధికముగా ఎకరాకు రూ.ఎనిమిది లక్షలు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వేమూరి వెంకట్రావు, మెరకనపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ ముత్యాల వరలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు, ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పూడికలు తీయకపోవడంతోనే పంటలు మునక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అకాల వర్షాలకి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని తెదేపా నేతలు బృందం సోమ వారం కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబును కలసి వినతిపత్రం అందజేసింది. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో సకాలంలో డ్రైన్ లు పూడికలు ప్రభుత్వం తీయకపోవడం వలన ఇటీవల కురిసిన అకాల వర్షానికి వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయన్నారు. రాష్ట్ర కార్యదర్శి కొనకల్ల బుల్లయ్య, పామర్రు ఇంఛార్జి కుమార్ రాజా ,రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోసు, కష్ణాజిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్ పంపిణీ : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమము ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆగస్టు 1వ తేదీ (మంగళవారం) నుండి ప్రారంభిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్

డిస్పర్సింగ్ వెహికల్స్ (ఎండియు) ఆపరేటర్లు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు నిర్దేసించిన షెడ్యూల్ ప్రకారం బియ్యము, పంచదార మొదలైన నిత్యావసరములును ఆగస్టు 01వ తేదీ నుండి 17వ తేదీ వరకు కార్డుదారుల ఇంటివద్దనే పంపిణీ చేస్తారన్నారు. పోషక విలువలు కలిగిన, విటమిన్ ఎ, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి 12, ఐరన్ కలిపిన ఫోర్టిఫైడ్ బియ్యము పంపిణీ చేయుచున్నందున, కార్డుదారులు వాటిని అమ్ముకోరాదన్నారు. పట్టణంలోని కార్డుదారులకు అదేవిధముగా పోషణ విలువలుతో కూడిన చిక్కి గోధుమ పిండిని కేజీ రూ.16 లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కార్డుదారులు ప్రభుత్వము సరఫరా చేయు బియ్యము, గోధుమపిండి లో కలిపిన పోషక విలువలు కలిగి ఫోర్టిఫైడ్ చేసినవి కనుక వాటిని జిల్లాలోని రైస్ కార్డుదారులందరు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణ డీలర్లు ఎండియు ఆపరేటర్లు ద్వారా సరుకుల పంపిణీ మంగళవారం ఉదయం నుండి ప్రారంభమవుతుందన్నారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఏమైనా ఫిర్యాదులు వున్న యడల టోల్ ఫ్రీ నంబరు 1967 కు ఫోన్ చేయాలని జెసి తెలిపారు.

ఉషారామాలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, దేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పిలుపునిచ్చారు. ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మొదటి గ్రాడ్యుయేషన్ వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఉషారామ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనిల్ సుంకర మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. ఉషారామ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ మనం తీసుకునే నిర్ణయాలే మన జీవన గమనాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖరరావు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు ఆర్జీదారుల నుండి 149 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఆర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుండి ఆర్జీదారులు వినతులను సమర్పిస్తారన్నారు. వాటిని నాణ్యతతో పరిష్కారం చూపడం ద్వారా ఆర్జీలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రాధమిక స్థాయిలోనే ఆర్జీలకు పరిష్కారం చూపితే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. పునరావృతం అయ్యే ఆర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని, గడువు తీరిన ఆర్జీలు పెండింగ్ ఉండరాదన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదు అవుతున్న ఆర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆర్జీలను సకాలంలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

మచిలీపట్నం, విజయవాడల్లో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా), విజయవాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్, విజయవాడ ధర్నాచౌక్‌ల్లో సోమవారం ధర్నాలు నిర్వహించారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, మెనూ ఛార్జీ రూ.20 ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పథకాన్ని ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని కార్మికులు నినదించారు. మచిలీపట్నంలో జరిగిన ధర్నానుద్దేశించి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.మురళీ, సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, ఝాన్సీ, లలిత, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ దేవేంద్ర, ఎలక్ట్రి సిటీ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ నాయకులు మణిపాల్, ఎల్ఐసి నాయకులు చంద్రపాల్, సిఐటియు జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్.జైరావు పాల్గొన్నారు.

విజయవాడ అలంకార్ సెంటర్లోని ధర్నాచౌక్‌లో జరిగిన ధర్నాలో యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు యం.వి.సుధాకర్, కె.గోపాల్, శ్రామిక జిల్లా కన్వీనర్ ఎ.కమల తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎ. సుశీల, ఎ. రాజేశ్వరి, దుర్గాభవానీ, కనకదుర్గ, ఈశ్వరమ్మ, పద్మ వి.యేసోబు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం యూనియన్ నాయకులు నగరంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు వినతిపత్రాన్ని అందచేశారు. సమస్యలను పరిష్కారానికి కషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

19, 20 తేదీల్లో ఎస్‌ఎఫ్‌ఐ ప్లీనరీ సమావేశాలు

- వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
- అన్ అకాడమీపై చర్యలు కోరుతూ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరగనున్నాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఎం.బి.భవన్‌లో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య వ్యాపారీకరణ, ప్రైవేటీకరణను ఎస్‌ఎఫ్‌ఐ వ్యతిరేకిస్తుందన్నారు. విద్యా రంగ పరిరక్షణ, శాస్త్రీయ విద్యా విధానం, విద్యాహక్కు చట్టం అమలు, యూనివర్శిటీ గ్రాంట్స్ పెంపు, సంక్షేమ హాస్టల్స్ మౌలిక సదుపాయాలు, అద్దె భవనాల

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

స్థానంలో సొంత భవనాల నిర్మాణానికి, పాఠశాలల్లో మౌలిక సదుపయాల ఏర్పాటుకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ నగర నాయకులు మన్మధ, కుమారస్వామి, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

అన్ అకాడమీపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అనుమతులు లేకుండా నడుస్తున్న అన్ అకాడమీపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ బెంజ్ సర్కిల్ దగ్గర ఉన్న అన్ అకాడమీ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి గ్రూప్ క్లాసులు నడుపుతూ విద్యార్థుల దగ్గర నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్మధ, కుమారస్వామి, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

ఇషాన్ ఎనర్జీకి అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరానికి చెందిన ప్రముఖ సోలార్ కంపెనీ ఇషాన్ ఎనర్జీ సంస్థకు ప్రపంచ స్థాయి క్లైమేట్ న్యూట్రల్ సర్టిఫికెట్ లభించిందని సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో ఫణి చంద్ర తెలిపారు. విజయవాడ మ్యూజిక్ కళాశాల వద్ద గల సంస్థ కార్యాలయంలో సోమవారం విలేకరులతోఆయన మాట్లాడుతూ క్లైమేట్ న్యూట్రాలిటీ సర్టిఫికెట్ అత్యుత్తమ స్థాయి సంస్థలకు ప్రతి ఏటా అందజేస్తారన్నారు. కార్బన్ ఎమిషన్స్, కార్బన్ న్యూట్రాలిటీని అందుబాటులోకి తీసుకువచ్చి, కార్బన్ ఎమిషన్స్‌ని కొలుస్తూ, ప్లానింగ్ చేస్తూ, తగ్గిస్తూ ఉన్న సోలార్ ఇన్సలేషన్స్ చేస్తున్న ఇషాన్ ఎనర్జీ కంపెనీకికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇషాన్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్ విజయవాడ కేంద్రంగా సోలార్ రూఫ్ టాప్స్, సోలార్ మెగా ప్లాంట్స్, సోలార్ కన్సల్టింగ్, ప్రాజెక్టు అక్విషిషన్స్ అండ్ మెర్జర్ సొల్యూషన్స్‌తో పాటుగా క్లమైట్ న్యూట్రలిటీ కోసం పని చేస్తుందన్నారు.

మెగా ఆయిల్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆయిల్ ఫామ్ సాగు యొక్క ప్రాముఖ్యతను తెలియచేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ వరకు మెగా ఆయిల్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గోద్రెజ్ అగ్రో వెట్ లిమిటెడ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫామ్ సంయుక్తంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమన్నారు.

వీధి కుక్కలపై కౌన్సిల్లో దుమారం

- ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని కార్పొరేటర్ల నిరసన
- వివింసి వివిఎస్‌పై ఎంఎల్‌ఎ విష్ణు ఆగ్రహం

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలోని చిన్నారులు, పెద్దలపై దాడి చేస్తూ గాయపరుస్తున్న వీధి కుక్కలను కూడా నియంత్రించలేని స్థితిలో నగరపాలక సంస్థ పాలకవర్గం ఉందని ప్రజల నుంచి మాట పడాల్సి వస్తోందని పార్టీలకతీతంగా కార్పొరేటర్లందరూ ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో వీధి కుక్కల బెడదపై సోమవారం జరిగిన వివింసి కౌన్సిల్లో పెద్ద దుమారం రేగింది. వీధి కుక్కల నియంత్రణ బాధ్యత పర్యవేక్షించాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (వివిఎస్) డాక్టర్ ఎ రవిచంద్ పొంతన లేని, బాధ్యతారాహిత్యమైన సమాధానాలు చెప్తున్న క్రమంలో ఎమ్మెల్యే విష్ణు మండిపడ్డారు. నగరానికి దూరంగా కొండ ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని సేకరించి, నగరంలోని వీధి కుక్కలను అక్కడకు పంపించే ఏర్పాటు చేస్తే కొంత కుక్కల బెడద తగ్గుతుందని ఎమ్మెల్యే చేసిన సూచనలకు ఎక్కువ మంది కార్పొరేటర్లు ఒకే చెప్పగా, ఇటువంటి చర్యల వల్ల ఉపయోగం ఉండకపోవచ్చునని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కుక్కల బెడద నివారణకు వైసిపి, టిడిపి, సిపిఎం సభ్యులతో కూడిన ఒక కమిటీని వేసి, దానిలో సమగ్రంగా చర్చించి, నిర్ణయం తీసుకొని దాని ప్రకారం ముందుకు పోవాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. 57వ డివిజన్ కొత్త ఆర్ఆర్‌పేట జీరో బల్ఫ్ రైల్వే ట్రాక్ నుంచి బుడమేరు రైల్వే బ్రిడ్జి వరకు రైల్వే ట్రాక్ వెంబడి ఆర్‌సిసి స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి మూడుసార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడం దారుణమని, స్టామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్ కింద వివింసికి కేంద్రం మంజూరుచేసి, రాష్ట్రం వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.289 కోట్ల నిధులను తీసుకొస్తే ఈ సమస్య ఉండేదని కాదని సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు కౌన్సిల్‌లో మండిపడ్డారు. ఇదే అంశంపై టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి అధికార వైసిపి వైఖరిని తప్పుపట్టారు. వీధి కుక్కల నియంత్రణకు వివింసి పిలిచిన ఎన్‌జిఓ సంఘానికి ఇవ్వాల్సిన రూ.70 లక్షలు ఇవ్వలేని దుస్థితిలో వివింసి ఉండగా, సర్కిల్-1 పరిధిలో ఆర్అండ్‌బికి చెందిన కేదారేశ్వరపేట నుంచి చిట్టినగర్ జంక్షన్ వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. కోటి అప్పుగా ఇవ్వడానికి వివింసి ఎక్కడి నుంచి తెచ్చి చెల్లిస్తుందని ప్రశ్నించారు. అజెండాలో తాను పెట్టిన పలు ప్రతిపాదనలపై మాట్లాడనీయకుండా అధికార వైసిపి ఎదురుదాడి చేయడమే కాకుండా, పాఠం చదువుకుంటూ వెళ్తున్న అధికారపార్టీ ఫ్లోర్‌లీడర్ వైఖరికి నిరసనగా కౌన్సిల్ మధ్యలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బ్లాక్ టీషర్ట్ ధరించడంపై అధికార వైసిపి సభ్యులు ఎదురు దాడికి దిగారు. వివింసికి రావాల్సిన రూ. 150 కోట్ల స్పెషల్ గ్రాంట్‌ని ధులను మంజూరు చేయించాలని, పిపిపి వద్దు...వివింసి ముద్దు అని, జగనన్న ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇవ్వాలని కోరుతూ కౌన్సిల్ సమావేశానికి ముందు టిడిపి, సిపిఎం సభ్యులు వివింసి ప్రాంగణంలోని ఎస్‌బిఐ బ్యాంక్ సెంటర్ నుంచి కౌన్సిల్ హాలు వరకు బ్యానర్ చేతబూని నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు.

నిరసన తెలుపుతున్న టిడిపి, సిపిఎం కార్పొరేటర్లు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.